

చీకటి వెనుక వచ్చే
ఉదయం కోసం వేచి చూడు...
- శ్రీ సుభాష్ చంద్ర బోస్


# జనస్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 సంచిక : 50 ఎడిటర్ : నరేష్ సాకే వారసంచిక ( 11-06-2021 ) పేజీలు : 6

janaswaramNEWS 9642067900


## 50 ఎడిషన్లు పూర్తయ్యి మరియు 2వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భాన మమ్మల్ని ఆదరించిన " జనస్వరం న్యూస్ " పాఠకులకు, జనసైనికులకు, వీరమహిళలకు అభినందనలు...



# నిరుద్యోగులకు అండగా జనసేన

- నిరుద్యోగులకు వైసీపీ ప్రభుత్వ వంచనపై జనసేన పోరాటం
- సేనానికి సమస్యలు విన్నవించుకున్న కార్మికులు
- వివిధ విభాగాలకు కమిటీలను ప్రకటించిన జనసేనాని...

లోపలి పేజీ 3 లో

## ప్రజా ప్రతినిధులే బూతులు తిడుతుంటే మానభంగాలు జరగవా ?

## అనంతపురం జిల్లాలో జనసేన బలోపేతమే లక్ష్యంగా ఆ దిశగా అడుగులు వేస్తాం : జనసేన నాయకులు



అనంతపురం ( జనస్వరం ) : జనసేన పార్టీ బలోపేతానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. జనసేనాని పవన్ కల్యాణ్ పార్టీ సంస్థాగత నిర్మాణానికి నాంది పలకడంతో జిల్లా, మండల కేడర్లు ఊపిరి పోసుకోనున్నాయి. అనంతపురం జిల్లా నుండి ఇద్దరు నేతలకు పవన్ కల్యాణ్ క్రియాశీలక పదవులు అప్పగించడంతో పాటు స్వయంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిలకం మధుసూదన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులుగా టిసి వరుణ్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు అందించడంతో అనంత జిల్లా జనసైనికుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి గారు మాట్లాడుతూ... పవన్ కల్యాణ్ నాయకత్వంలో అధికార వైకాపా ఆగడాలకు అడ్డుకట్ట వేస్తామన్నారు. పవన్ కల్యాణ్ సిద్ధాంతాలను, ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై రాజీలేని పోరాటాలకు. సిద్ధం కావాలని సిఎంఆర్ జనసైనికులకు పిలుపునిచ్చారు. టిసి వరుణ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా జనసేనపార్టీ పని చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ... ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చుడుతామన్నారు. నియోజకవర్గ, మండల స్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమం అనంతరం జనసేన పార్టీ కోసం నిరంతరం న్యూస్ అందిస్తూ, పార్టీ కోసం న్యూస్ సమాచారాన్ని అందిస్తున్న జనసైనికుల మీడియా "జనస్వరం న్యూస్" మొదటి సంవత్సరం పూర్తి అయ్యి రెండవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది.

## అగ్ని ప్రమాద కుటుంబ బాధితులకి జనసేనపార్టీ తరుపున సహాయం



కావలి ( జనస్వరం ) : దగదర్తి మండలం మనుబోలు పడులో ఇళ్లు కాలిపోయిన వారికి, వాళ్ళు అడిగిన విధంగా వంట సామానులు జనసేన పార్టీ కావలి ఇంచార్జి అళహరి సుధాకర్ గారూ పార్టీ తరపున అందించడము జరిగింది. ఆ ఇంటి ఇల్లాలుకి జీవనోపాధి అయిన కుట్టు మిషను కూడా కాలిపోవడముతో మరో రెండు రోజులలో వారికి కుట్టు మిషను కూడా అందిస్తానని హామీ ఇవ్వడము జరిగింది.

గమనిక : మీకు కావాల్సిన న్యూస్ మీద క్లిక్ చేస్తే ఆ న్యూస్ కి సంబంధించిన తదితర వెబ్సైట్ లో న్యూస్ చదవగలరు.

## సంపాదకీయం

# “ భాష – సాహిత్యం – ఉనికి ”

శబ్దానికి, భావానికి భాష అనేది మన దైనందిన జీవితాలకు పూర్తిస్థాయిలో ముడిపడి ఉంది. అటువంటి భాషకు నేటి సమాజం తగిన న్యాయం చేస్తుందా అనేది సమాధానం దొరకని ప్రశ్నే !! ఎన్నో విభిన్న సంస్కృతుల కలబోతయిన ఈ మానవాళికి మన పూర్వీకులు అందించిన అఖండమేధ భాష. ప్రతీ అంశంపై, పరిస్థితిపై మనిషి తనకే ప్రత్యేకంగా అందుకున్న దేవుడిచ్చిన వరం భాష, మనిషి ప్రతి స్పందనకు అనుగుణంగా రూపకల్పన చేసి వారు ఏర్పరచిన ప్రణాళికాబద్ధమైన మనోవికాసనేత్రం.


భాషకి ఋణపడని జగత్తు ఉంటుందా..?? మనిషిని పశుపక్షాదుల నుండి వేరు చేసి మహోన్నతమైన మూర్తిగా నిలబెడుతున్న భాషలను అందించిన పెద్దలకు ఎలా ఏమిచ్చినా ఋణం తీర్చుకోలేం. ఋణం తీర్చుకోవడం కుదరకున్నా వారు అందించిన ఆ సంపదను రక్షించుకోవడంలో మనవంతు పాత్రపోషిస్తే వారి శక్తియుక్తులకు అంజలి ఘటించినట్టే. దైవ భాషైన సంస్కృతాన్ని మూలంగా చేసుకున్న ఈ భాషలు ప్రపంచ వ్యాప్తంగా 6500 పై చిలుకు ఉన్నాయంటే భావన దాని నిగూఢత ఎంతలోతైన అంశమో పరికించవచ్చు. ఎన్నో భాషలు లిపి లేకున్నా, మరో లిపితో ఆ భాషయొక్క భావాన్ని వ్యక్తపరుస్తున్నా మనుగడకు మూలాధారంగా ఉనికి కోసం పోరాడుతున్నాయి.

ఇక ఈ విషయంలో మనదేశానికున్న ప్రాముఖ్యతను గురించి చెప్పడానికి మాటలు సరిపోవు. అనేక భాషలతో, ప్రత్యేకత కలిగిన యాసలతో, మాండలికాలతో అలరారుతూ మన దేశ భాషలలో భావవ్యక్తీకరణ, శబ్దం యొక్క మేళవింపుతో విశిష్టతను సంతరించుకున్నాయి. ప్రపంచం మొత్తం మీద ఉన్న భాషలలో రమారమీ 500 భాషలు మన దేశంలో ఉన్నాయి.

ఇక్కడనుండి మనం ‘మాతృభాష’ గురించి చెప్పుకోవాలి. ఎన్నో వేల సంవత్సరాల చరిత్ర కలిగిన మన దేశ భాషలలో మన తెలుగు భాషకు ఒక ప్రత్యేకత ఉంది. వ్యాకరణపరంగా ఎంతో ఉన్నతమైన భావన మన భాష సొంతం. అటువంటి భాషను మనమే చేజేతులా పాడుచేసుకుంటున్నాం. ఈ పరిస్థితులకు జరుగుతున్న సామాజిక మార్పులు, ప్రపంచీకరణ దిశగా సాగిపోతున్న జీవిన విధానం. ఈ క్రమంలో ప్రపంచీకరణ పోకడలకు తగ్గట్టుగానే మనిషి భాషను తన జీవితానికి ముడిపెట్టుకుని అన్యభాషల వైపుగా ప్రయాణం చేయవలసివస్తుంది.

### సామాజిక పరిస్థితులు.. :

భాష ఆర్థికపరమైన అంశాలతో ముడిపడిపోయి సమాజానికి సవాలు విసురుతున్న ఈ తరుణంలో వ్యక్తి తన వ్యక్తిత్వాన్ని ఏ రకంగా తీర్చిదిద్దుకుంటున్నాడనేది ముఖ్యంగా గమనించాలి. ఈ గమనించడం ప్రాథమిక



విద్యావిధానాల నుండే జరిగే విధంగా మన విధివిధానాలను రూపొందించుకోవాలి. ప్రపంచీకరణలో భాగంగా జరుగుతున్న ఈ సామాజిక పరిస్థితులను తలిదండ్రులు క్షుణ్ణంగా అధ్యయనం చేసి పిల్లలకు తగురీతిలో భాష యొక్క విశిష్టతను తెలియపరచాలి. కానీ ఈ పరిస్థితులు కోల్పోయినట్టుగానే జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. అన్య భాషలు నేర్వడం వారి హోదాగా భావిస్తున్న నేటి తలిదండ్రుల పాత్రను ఎలా అర్థం చేసుకోవాలో కూడా ఆలోచించలేని స్థితికి సమాజం నెట్టివేయబడింది.

ఇక మన విద్యావ్యవస్థ గురించి ఎలా చెప్పాలో కూడా తెలియని పరిస్థితి, ముఖ్యంగా మన ఆంధ్రా రాజకీయాలను గమనిస్తే తెలుస్తుంది. కేవలం రాజకీయకుటిల నీతిని ప్రజలపై అన్యభాషాబోధన విధానాలను మోపే ప్రయత్నానికి తమ ఉనికిని కాపాడుకోవడం కోసమని గ్రహించలేని భావదారిద్ర్యంలోనికి నెట్టేసిన అంశాలను ఎవరు అవగాహన చేసుకుంటారు.? ఇక్కడే ప్రతీ ఒక్కరూ జరిగే ప్రమాదాన్ని ముందుగానే ఊహించగలగాలి. అలా కాకుంటే ఒక భాషాపరమైన జాతి ఉనికిని వారి స్వార్థ ప్రయోజనాలకోసం చంపేస్తారు.

1990-2000 దశకం నుండీ భాష దాని ఔన్నత్యానికి సంధికాలం ఏర్పడింది. ప్రస్తుతానికి ఈ పరిస్థితి విశృంఖలంగా మారి పెనుప్రమాదంలోనికి భాషను నెట్టివేసే ధోరణిలో సాగిపోతుంది. ఒక స్కూల్ విద్యార్థిని తన పేరు తెలుగులో వ్రాయమని చెబితే తటపటాయించే రోజులు వచ్చాయంటే ఊహించుకోవచ్చు. మనం భాషపై పట్టును కోల్పోతున్నాము. అంతేకాదు సహజంగా భాష మనకందించే క్రమశిక్షణను కూడా !

### చరవాణుల ప్రభావం :

మనిషి ఆలోచన ఎప్పుడూ సరదాగా సాగిపోవాలనుకునే వ్యక్తిగత స్వేచ్ఛ మీదనే. జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు, మన మాతృభాష మనకందించే సాహిత్య సౌరభాలను ప్రక్కకునెట్టి పాశ్చాత్య పోకడలకు దారిని సుగమం చేసిన అతిపెద్ద అస్త్రం ఈ సంచారవాణి. దీనివల్ల జరుగుతుందని భావించే మంచికన్నా ఉపయోగించే పద్ధతిలోని లోపం వల్ల జరుగుతున్న చెడే ఎక్కువ. మనిషి యొక్క సహజమైన మనో చెంచలత్వానికి తోడైన ఈ దూరవాణి మనిషి దైనందిన జీవితంలో ఒక విడదీయలేని వస్తువుగా మారిపోయింది.

మనిషి జేబులో డబ్బులుంటాయో లేదో తెలియదు కానీ చేతిలో చరవాణి మాత్రం తప్పనిసరి. ప్రక్కప్రక్కనే వున్న యిరువురు కలిసి మాట్లాడుకునే పరిస్థితిని కూడా మాయం చేసేసిన ఈ చిచ్చరపిడుగుకు కాదు కాదు చిచ్చు పిడుగుకి ప్రపంచమే దాసోహం అయ్యింది. అయితే ఈ చరవాణి మూలంగా ఉద్భవించిన కొన్ని సామాజిక మాధ్యమాలలో సాహిత్య వికాసానికి జరిగే అన్యాయానికి గొంతుక వినిపిస్తున్నా అది కొద్దిమంది జనంలోనే ఆ చర్చ మిగిలిపోతుంది.

### రాజకీయ పరిస్థితులు :

పాలకులే ప్రజల తరపున జాతి ఉజ్జీవనానికి పూనుకోవాలి. మీరు పలానా అనే ఒక ఉనికి యొక్క మూలాన్ని పాలకులే విస్మరిస్తే జరిగే అనర్థం చివరకు మనం ఎవరు..?? అనే పరిస్థితిని తీసుకువస్తుంది. భాష యొక్క సాంస్కృతిక, సాహిత్య రంగాలను ప్రభుత్వాలే పర్యవేక్షిస్తూ ఎప్పటికపుడు భాషాపరమైన లోటుపాట్లను అధిగమిస్తూ, భాషకు జరిగే ఏ ఒక్క ప్రమాదాన్ని ఉపేక్షించకుండా అడ్డుకట్టలు వేయాలి. చట్టాలకు అనుగుణంగా సాగే సమాజంలో ప్రభుత్వాలే నిర్ణయాధికారం కలిగివున్నప్పుడు ప్రజలు తదనుగుణంగానే వారి వ్యవహారశైలిని మార్చుకుంటారు. ఇటువంటి పరుస్థితులలో పాలకులు తీసుకోవాల్సిన చర్యలు రాజకీయ కోణంలో సాగుతున్నాయి తప్ప అంచెలంచెలుగా మరుగున పడిపోతున్న భాష ఔన్నత్యానికి గుర్తింపు, వాటి జీవ ప్రకాశానికి తోడ్పాటు లభించడంలేదు. అటువంటి అవకాశాన్ని పాలకులు వదిలిపెట్టి కుంచిత ఉద్దేశ్యాలతో ప్రజలలో వికాసాన్ని హరించే చర్యలకు పూనుకోవడం నిజంగా బాధపడాల్సిన విషయం.

భాష ఔన్నత్యాన్ని దాని భావనా తేజస్సును హరించేసి, ఆ భాషపై జనంలో గల పట్టును, నుడిని క్రమక్రమంగా దూరంచేస్తే నేటి భవిష్యత్తులోని సమాజాన్ని గందరగోళంలోనికి నెట్టేసి వారి ఉనికిని చంపేస్తున్నట్టే. అందుకే మన భాషలను వాటిలో గల గొప్పతనం అందరికీ చేరాలంటే రాజకీయ, సామాజిక విధానాలలో సమూలమైన మార్పులు తీసుకురావాలి.

### “ కానరావే సాహితీ సౌరభాలు ”

**సాహిత్యమంతా కలలో**
**నడకలా సాగిపోతున్న వేళ..**
**నిదురలో ఉన్న నేటి జాడను**
**చూసి నిర్భాగ్యులిందరా అని**
**గడియ గడియా కలసి పరిహసిస్తుంటే..!**

**వేకువా వేకువా అని నాదమే చేస్తూ**
**మెలకువయ్యే రీతి**
**రతనాల రాశుల్ని కుమ్మరిస్తుంటే..!**

**మొద్దునిద్రలతో మమేకమై దొర్లేటి**
**గురక జాడలతోడ మత్తులో మూల్గేటి**
**చీకట్ల జట్టుతో ఒంటరై నీవు**
**నలిగిపోతుంటే.. !**

**కవన గుణ, కరుణ ఘన,**
**రసరమ్యతను తెచ్చి**
**జీవనాన హృద్యమై సాగేటి**
**కళల కేకలు నీకు కానరాకుంటే..!**

**ఏమి పొందువు నీవు,**
**ఏమనందువు నీవు..**
**ప్రభాసమే పరికించి తట్టిలేపిన గాని**
**మాయవీడని నీవు ఏమిపొందువు గాని..!**

**తరలిపోయే చీకటి**
**నీవు ఉడికిపోయిన వేళ..**
**తట్టిలేపిన సంగతి... తెలియరానేరక**
**ఏమి నచ్చజెబుదువో**
**నీవెరుగని నీ హృదయ జ్వాలల గోల ..!!**

సర్వేజనా సుఖినోభవంతు...

కలం : భాను శ్రీ మేఘన..
ట్విట్టర్ ఐడి : @ravikranthi9273
( భానుడు )

## నిరుద్యోగులకు జనసేన అండగా ఉంటుంది

న్యూస్ ( జనస్వరం ) : నిరుద్యోగుల పోరాటానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. నిరుద్యోగ సమస్యలు, జాబ్ క్యాలెండర్ పై ప్యాక్ మీటింగ్ లో చర్చించి భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మంగళగిరి పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి సభ్యులు, విద్యార్థి సంఘాలు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థి నాయకులు ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిరుద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 45 లక్షల మంది నిరుద్యోగులు ఉంటే ఏపీపీఎస్సీ ద్వారా కేవలం 36 ఉద్యోగాలు ప్రభుత్వం ప్రకటించింది. ఇలాంటి తుగ్లక్ పాలన గతంలో ఎన్నడూ చూడలేదు. పాదయాత్రలో అన్నవస్తున్నాడు నిరుద్యోగుల సమస్యలు తీరుస్తాడు అన్న జగన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు నిలబెట్టుకోలేకపోయారు. ప్రతి ఏటా డీఎస్సీ పెట్టి టీచర్ పోస్టులు ఇస్తామన్న హామీని అమలు చేయడం లేదు. నాడు – నేడు అంటూ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఉపాధ్యాయులు లేకుండా సౌకర్యాలు ఉంటే సరిపోతుందా? అని ప్రశ్నించారు. 20 లక్షల మంది గ్రూప్స్ కి ప్రిపేర్ అవుతుంటే 25 ఉద్యోగాలు విడుదల చేశారు. ఏటా 6500 ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జాబ్ క్యాలెండర్ లో 450 పోస్టులు మాత్రమే ప్రకటించారు. శ్రీ జగన్ రెడ్డి నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారు అని వాపోయారు.

## ప్రజా ప్రతినిధులే బూతులు తిడుతుంటే మానభంగాలు జరగవా?
### – శ్రీ పవన్ కళ్యాణ్ గారు


అమరావతి రైతులతో మాట్లాడుతున్న జనసేనాని

న్యూస్ ( జనస్వరం ) : తన ఇంటి పరిసరాల్లో ఉన్న 320 కుటుంబాలకు న్యాయం చేయలేని ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తారని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రశ్నించారు. మహిళలు అని కూడా చూడకుండా ప్రజా ప్రతినిధులే పచ్చి బూతులు తిడుతుంటే రాష్ట్రంలో మానభంగాలు జరక్క ఇంకేం జరుగుతాయని అన్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో బాధిత నిర్వాసితులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కలిశారు.

అభివృద్ధి పనులు, ముఖ్యమంత్రి భద్రత పేరిట తాడేపల్లి క్యాంపు కార్యాలయం సమీపంలోని తమ ఇళ్లను ప్రభుత్వం ఖాళీ చేయిస్తోందన్న విషయాన్ని విన్నవించారు. తమ ఇళ్లను వైసీపీ నాయకులు, ప్రభుత్వం బలవంతంగా ఖాళీ చేయించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. పునరావాసం ఏర్పాటు చేయకుండా, ఇళ్లు లాక్కుంటున్నారని బాధితులు వాపోయారు. ఇళ్లు ఖాళీ చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరిస్తున్నారని శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఫిర్యాదు చేశారు. బాధితుల గోడు విన్న అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి గారి నివాసం దగ్గర ఇళ్లను ఖాళీ చేయాలంటున్నారు. ఆయన నివాసం ఉన్న చోటే ఇలాంటి దారుణాలు జరగడం ఏంటి? ముఖ్యమంత్రి గారి భద్రత దృష్ట్యా ఇళ్లు ఖాళీ చేయించాలి అంటే ముందుగా వారికి పునరావాసం కల్పించాలి. వారికి పక్కా ఇళ్లు కట్టించాలి. అవేమీ చేయకుండా భయపెట్టి వారిని ఖాళీ చేయాలని చెప్పడం సరికాదు. వృద్ధులు అని కూడా చూడకుండా ఊరి బయటకు తీసుకువెళ్లి పడేస్తామని చెబుతున్నారు. వారికి పూర్తిగా పునరావాసం కల్పించిన తర్వాతే అక్కడి నుంచి తరలించాలి. రాత్రికి రాత్రి భయపెట్టి , బెదిరింపులకు గురిచేసి ప్రజలను ఇబ్బంది పెట్టాలని చూస్తే వారికి జనసేన పార్టీ అండగా ఉంటుంది. జనసేన పార్టీ స్థానిక నాయకులతో చర్చించి బాధితులకు అండగా ఉండే అంశంపై ఓ కార్యాచరణ ప్రకటిస్తాం అని అన్నారు.

బాధితులకు మద్దతుగా వచ్చిన ఓ వాలంటీర్ మాట్లాడుతూ.. పార్టీలు, ప్రాంతాలు, కులమతాలకు అతీతంగా ప్రజా సేవ చేయాలని చెబితే ఉద్యోగంలో చేరా, ముఖ్యమంత్రి గారి ఇంటి పరిసరాల్లో బాధితుల్ని ఖాళీ చేయించేందుకు వాలంటీర్ వ్యవస్థని దుర్వినియోగ పరుస్తున్నారు. ముందు మీరు ఇళ్లు ఖాళీ చేయమంటూ వాలంటీర్లమైన మాపైన కూడా వైసీపీ నాయకులు ఒత్తిడి తెస్తున్నారు. చెప్పుకోలేని భాషతో దుర్భాషలాడుతున్నారు. ఇళ్లు కట్టించి ఇస్తాం, పరిహారం ఇస్తామని నమ్మించి సంతకాలు పెట్టించుకున్నారు. ఇప్పుడు అన్యాయంగా ఖాళీ చేయిస్తున్నారు. వెంటనే ఇళ్లు వదిలి వెళ్లకపోతే ప్రొక్లెయిన్లతో దున్నేస్తామని బెదిరిస్తున్నారు. మరికొందరు బాధితులు కూడా తమపై జరుగుతున్న దౌర్జన్యాన్ని వివరించారు.

## వైసీపీ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు కారును అడ్డుకున్న జనసేన నాయకులు



తూర్పు గోదావరి ( జనస్వరం ) : ప్రయాణానికి ప్రతిబంధకంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న రహదారుల దుస్థితిని పట్టించుకోకపోవడంపై మండల జనసేన కార్యకర్తలు, నాయకులు నిరసన వ్యక్తం చేశారు. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలకు హాజరవుతున్న ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు కారును జనసేన నాయకులు ముక్తేశ్వరం కూడలిలో అడ్డగించారు. ముక్తేశ్వరంలో రహదారులు లోయలను తలపిస్తున్నాయని ప్రయాణానికి అడ్డంకిగా మారినా వైసీపీ ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని, ఈ విషయంపై తక్షణం దృష్టి సారించి మరమ్మతులు చేపట్టాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అంతే కాకుండా వర్షం వస్తుంటే నీటితో నిండి వాహనాలు మునిగిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా కారణంగా పనులు ఆలస్యం అవుతున్నాయని త్వరలోనే రోడ్లకు మరమ్మతులు చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు అందించినా, జిల్లా స్థాయి అధికారులకు విన్నవించినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో కె.ఆర్. విజయకు జనసేన నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దా చంటిబాబు, పడాల గిరి, పోలిశెట్టి రాజేష్, మాసాబత్తుల శ్రీను, విళ్ల చలపతిరావు, లక్ష్మణ్, కుప్పాల రాంబాబు, తోలేటి ఉమా తదితరులు పాల్గొన్నారు.

## తణుకు నియోజకవర్గ ఎమ్మెల్యే కారుమూరి నాగేశ్వర రావు రైతులకు క్షమాపణలు చెప్పాలి : జనసేన నాయకులు డిమాండ్



పశ్చిమ గోదావరి ( జనస్వరం ) : తణుకు నియోజకవర్గం ఇరగవరం మండలంలోని అర్జునుడిపాలెం గ్రామంలో జరిగిన రైతు సదస్సులో తమ వద్ద కొన్న 11 ఎకరాల ధాన్యం డబ్బులు ఇవ్వవలసిందిగా విల్లూరి సుబ్బారావు అనే రైతు తణుకు నియోజకవర్గ ఎమ్మెల్యే కారుమూరి నాగేశ్వరరావును నిలదీస్తే ఆ రైతును పోలీసులతో గెంటించివేసిన ఎమ్మెల్యే కారుమూరి నాగేశ్వర్రావు చేసిన ఘటనకు మొత్తం మండలం రైతులందరికీ క్షమాపణలు చెప్పాలని జనసేన పార్టీ లీగల్ సెల్ నాయకులు అనుకుల రమేష్ డిమాండ్ చేశారు. అదే విధంగా రైతుల వద్ద కొన్న ధాన్యం డబ్బులు తక్షణమే తిరిగి చెల్లించాలని, ఖరీఫ్ సీజన్లో ఎరువులు పురుగుమందులు తక్కువ ధరకు అందించాలని తెలిపారు. ఈ విషయంపై తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. వైసీపీ ప్రభుత్వం రైతుల అండదండలతో ఓట్లు వేయించుకొని గెలిచాక, ఇపుడు అధికార దాసోహానికి గురయ్యి రైతులను చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు వస్తాయని అన్నారు. ధర్నాలో పాల్గొన్న అర్జునుడిపాలెం ప్రెసిడెంట్ పోతుల గంగాధరం, వార్డు మెంబర్లు, కానూరి మాధవ రాయుడు, రైతులు ఓసారి వెంకట్రావు, పిండి శ్రీనివాస్, మల్లిపూడి రామకోటి, బొర్రా విష్ణు, గడిగొయ్యల వెంకట్రావు, మల్లిపూడి గణపతి, విల్లూరి సూర్యారావు, రాచకొండ సత్యనారాయణ ఇరగవరం మండల రైతులు, జనసేన నాయకులు జనసైనికులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన జనసైనికుడి కుటుంబానికి ప్రమాద భీమా రూ. 5 లక్షల చెక్కు పంపిణీ


చెక్కు అందిస్తున్న PAC చైర్మెన్ నాదెండ్ల మనోహర్ గారు

న్యూస్ ( జనస్వరం ) : ఈ గత నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించిన జనసేన క్రియాశీలక నాయకులు శ్రీ పసుపులేటి శివ దుర్గా వరప్రసాద్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి పార్టీ తరఫున 5 లక్షల రూపాయలు ప్రమాద భీమా చెక్కునుఅందజేసిన జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు

## కరోనా బాధిత కుటుంబాలను పరామర్శించిన PAC చైర్మెన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు


బాధిత కుటుంబాలకు పరామర్శించిన జనసేన పీఏసీ చైర్మెన్

న్యూస్ ( జనస్వరం ) : శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అత్తోట గ్రామంలో కరోనా వల్ల మరణించిన, కోలుకున్న మరియు బ్లాక్ ఫంగస్ నుండి కోలుకున్న జనసైనికులను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే తెనాలి మండలం సంగం జాగర్లమూడి గ్రామంలో ఇటీవల కరోనా వలన మరణించిన జనసేన నాయకులు శ్రీ బాలిశెట్టి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నవారిలో బీమా పత్రాలు, కిట్ అందజేశారు.

## ఆత్మకూరు నియోజకవర్గ రైతాంగం యొక్క సాగునీటి హక్కులను కాపాడాలని కోరుతూ జనసేన పార్టీ నాయకులు పోరుబాటు



సాగు నీటి హక్కుల కోసం నిరసన వ్యక్తం చేస్తున్న జనసేన నాయకులు

నెల్లూరు ( జనస్వరం ) : త్మకూరు నియోజకవర్గ రైతాంగం యొక్క సాగునీటి హక్కులను కాపాడాలని కోరుతూ, ఆత్మకూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో, స్థానిక మున్సిపల్ బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం ఆర్డీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ గారు మాట్లాడుతూ రైతాంగం యొక్క దేవాలయం, సోమశిల జలాశయం మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. కారణం మన ప్రభుత్వ చేతకానితనం విభజన చట్టాలను ఉల్లంఘిస్తూ, సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అకృత్యాలకు అడ్డుకట్ట వేయలేక, జీవ జలాలు వృథాగా సముద్రం పాలవుతున్నా, ఏమీ చేయలేక పాలకులు నిశ్చేష్టులయ్యారు. మన పాలకుల చేతగానితనం కారణంగా నెల్లూరు జిల్లాలో, సోమశిల జలాశయం మీద ఆధారపడ్డ కండలేరు జలాశయం, సంగం బ్యారేజీ, నెల్లూరు బ్యారేజ్ ల మనుగడ ప్రశ్నార్థకమైంది. దరిమిలా నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాల రైతాంగం సాగునీటి అవసరాలకు, ప్రజల తాగునీటి అవసరాలకు గడ్డు కాలం దాపురించింది. ముఖ్యంగా ఆత్మకూరు నియోజకవర్గంలో దగాపడ్డ మెట్ట ప్రాంత రైతాంగ ఆశలు అడియాశలయ్యాయి. పుష్కర కాలం క్రితం శంకుస్థాపన చేసిన ఆనం సంజీవరెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి కాకపోతుందా, మా బతుకులు బాగు పడక పోతాయా అని కోటి ఆశలతో ఎదురు చూస్తున్న మెట్ట ప్రాంత రైతాంగం పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. భవిష్యత్తులో ప్రాజెక్టులు పూర్తయినా వాటికి నీరు చేరే పరిస్థితి లేని అయోమయ స్థితి దాపురించింది అని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని తెలంగాణలోని ఆంధ్ర ప్రాంత ప్రజల క్షేమం కోసం, సంయమనం పాటిస్తున్నామన్న బేల పలుకులు మాని, మన రాష్ట్ర రైతాంగ సాగునీటి హక్కుల కోసం పోరాడాలని, లేనిపక్షంలో జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గంలోని దగాపడ్డ మెట్ట ప్రాంత రైతాంగ హక్కుల కోసం ఉద్యమిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ గారు రైతులు మరియు నియోజకవర్గ నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## 25 సంవత్సరాలుగా ఉంటున్న పేదల ఇళ్లకు పట్టాలు ఇవ్వాలి



తూర్పు గోదావరి ( జనస్వరం ) : కాకినాడ రూరల్ సూర్యారావు పేట గ్రామములో 25 సంవత్సరాలుగా నివసిస్తున్న పేదల ఇళ్లను ఎటువంటి పట్టాలు లేకుండా వైసిపి ప్రభుత్వం దౌర్జన్యంగా ఖాళీ చేయించాలని చూస్తుంది. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు మీకు పట్టాలు ఇస్తాం మీరు ఇప్పుడే ఖాళీ చేయండి అని హెచ్చరిస్తుంది కానీ అక్కడ ఉండే ప్రజలు మాకు మేము నివసిస్తున్నటువంటి ప్రదేశంలోనే పట్టాలు కావాలి. అలా పట్టాలు సర్వే నెంబర్ తో సహా ఇస్తే మేము ఖాళీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం, అని చెబుతున్న ప్రభుత్వం వారి విజ్ఞాపనను పట్టించుకోకుండా, మీరు వెళ్తున్న పనుల్లో నుంచి మిమ్మల్ని తొలగిస్తాం, ప్రభుత్వ పథకాలు మీకు వర్తించేలా చెయ్యం అని చెప్పి దౌర్జన్యంగా ఖాళీ చేయించాలని చూస్తోంది అని స్థానిక జనసైనికులు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు పంతం నానాజీగారి దృష్టికి తీసుకురాగా, ఆయన జనసైనికులతో కలిసి సూర్యారావు పేట ప్రాంత వాసులను కలవడానికి అక్కడకి వెళ్లి వారికీ తగిన న్యాయం జరిగేలా చేయండి అని రెవిన్యూ అధికారులతో మాట్లాడి సమస్యని సానుకూల పరిచి, MRO గారిని కలిసి ప్రభ్యుత్వం ఇచ్చే పట్టాలపై సర్వే నెంబర్ వేసి ఇవ్వాల్సిందిగా వారిని కోరడమైనది.

## ప్రభుత్వ పథకాలకు నిబంధనలు వర్తించవా...? విజయనగరం జనసేన నాయకులు



విజయనగరం ( జనస్వరం ) : నేను కులాలను చూడను, మతాలను చూడను, రాజకీయ పార్టీలకు అతీతంగా పరిపాలన చేస్తానన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో దీనికి విరుద్ధంగా ప్రభుత్వ పథకాల్లో ఆయనన్న విశ్వసనీయత కొరవడిందని అలాగే ప్రభుత్వ పథకాలకు ప్రభుత్వ నిబంధనలు వర్తించవా అని జనసేన పార్టీ ఉత్తరాంధ్ర సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు దుయ్యబట్టారు. కలక్టరేట్ ముందు ప్రభుత్వ పథకాలకు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్నందుకు నిరసనగా కోవిడ్ నిబంధనలతో శాంతి యుతంగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా ఒక ఇల్లు నిర్మాణం కోసం ఎన్నో నిబంధనలు పెట్టే మున్సిపల్ కార్పొరేషన్ వారు, పేదలకు ఇచ్చే జగనన్న ఇల్లులు నిర్మిస్తున్నకాలనీల్లో ఎటువంటి నిబంధనలు పాటిస్తున్నారని ప్రశ్నించారు. కాలనీ పూర్తిగా నిర్మాణం జరిగితే సుమారు లక్ష మంది జనాభా నివసిస్తారని, వారికి మౌలిక సదుపాయాలతో పాటు ముఖ్యంగా డ్రైనేజీని, రోడ్లును నిర్మాణం ఏ నిబంధనలతో నిర్మిస్తున్నారని అన్నారు. కేవలం 58 గజాల్లో నిర్మిస్తున్న ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులకు ఎలా సరిపోతుందని ప్రశ్నించారు?. కేవలం ఇళ్ళు కేటాయించిన వారిలో వైస్సార్సీపీ కార్యకర్తలకే ఎక్కువ మొత్తం ఉన్నారని, మిగతా పార్టీల్లో ఉండే అర్హులైన పేదలకు కూడా ఇల్లులు కేటాయించి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వైస్సార్సీపీ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఇల్లు అలకగానే పండుగ కాదు అని ఎలా అంటారో.. బలవంతపు శంఖుస్థాపనలు చేసినంత మాత్రాన ఇల్లు నిర్మాణం కాదు అని తెలుసుకొని విశ్వసనీయతను నిరూపించుకోవాలని వైస్సార్సీపీ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) జనసేన నాయకులు పిడుగు సతీష్, రావిరాజ్ చౌదరి, బూర్లి వాసు, చెల్లూరి ముత్యాల నాయుడు, దోల రాజేంద్రప్రసాద్, ఎ.శివ, కె.ప్రసాద్, భాస్కర్, జొయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పోరాటానికై జనంలోకి జనసేన



ప్రకాశం ( జనస్వరం ) : ప్రజాసమస్యల పోరాటానికై "జనంలోకి జనసేన" కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని 16వ డివిజన్ నందు జనసేన నాయకులు పర్యటించి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రైల్వే గేట్ వేసినప్పుడు ఎక్కువ సమయం మూసి ఉంచడం వలన అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు పట్టించుకోవడంలేదని వాపోయారు. అలాగే స్థానికంగా పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉన్నదని అన్నారు. స్థానిక నాయకులకు చెప్పిన ఈరోజు వరకు పట్టించుకున్న నాధుడే లేదని గెలిచిన కార్పొరేటర్ కూడా ఎన్నికల సమయం లో ఓట్లడగటానికి వచ్చాడు తప్పా ఇప్పుడైనా కనీసం పట్టించుకున్న దాఖలా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## కార్యకర్త కుటుంబానికి ధర్మవరం జనసేన ఇంచార్జ్ చిలకం మధుసూధన్ రెడ్డి ఆర్థిక సహాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న జనసేన నాయకులు

అనంతపురం ( జనస్వరం ) : జనసేన పార్టీ ఓ కుటుంబం లాంటిది. అందులో ఏ ఒకరికి కష్టం వచ్చినా మిగిలిన కుటుంబ అండగా నిలుస్తారని ధర్మవరం జనసేన ఇంచార్జ్, రాష్ట్ర రాజకీయాల వ్యవహారాల కమిటీ సభ్యులు చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం, అమడగూరు మండలం కందుకూరు పల్లి గ్రామానికి చెందిన ముద్దంగల వెంకటస్వామి, రంగమ్మ కుమారుడు జౌకల కొత్తపల్లి పంచాయతీ జనసేన పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసినా ముద్దంగల వెంకట రమణ (44) కరోనా సమయంలో తన 2 కిడ్నీలు ఫెయిల్ అవ్వడంతో మృతి చెందాడు. ఈ విషయం తెలియగానే జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, పుట్టపర్తి, అమడగూరు.. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వయంగా వారి ఇంటికి వెళ్లి మృతి చెందిన రమణ భార్యశారద వారి పిల్లలను తల్లిదండ్రులను పరామర్శించారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ 85 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## జనసేన ప్రెస్ నోట్స్

## తెలుగు అకాడెమీ పేరు మార్చి సాధించే ప్రయోజనం ఏమిటి?

న్యూస్ ( జనస్వరం ) : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తెలుగు అకాడెమీ పేరు మారుస్తూ ఇచ్చిన ఉత్తర్వులు తెలుగు భాషాభిమానులను నిరుత్సాహపరిచేలా ఉన్నాయి. తెలుగు భాష అభివృద్ధి కోసం, విద్యా విషయకంగా తెలుగు వినియోగం కోసం కృషి చేయాల్సిన అకాడెమీ అస్తిత్వాన్ని దూరం చేసేలా పేరు మార్చారు. తెలుగు మరియు సంస్కృత అకాడెమీ అని ఎందుకింత హడావిడిగా మార్చాల్సి వచ్చిందో ప్రభుత్వం, అకాడెమీ బాధ్యులు ప్రజలకు వివరణ ఇవ్వాలి. పేరు మార్చడం ద్వారా సాధించే ప్రయోజనం ఏమి ఉంటుంది. ఇంటర్మీడియెట్, డిగ్రీ విద్యార్థులకు తెలుగు అకాడెమీ పుస్తకాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటూ వచ్చాయి. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారు సైతం ఈ పుస్తకాలనే భాషాభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకోవాలి. ఆ విషయాన్ని విస్మరించి అకాడెమీ పేరు మారిస్తే భాష అభివృద్ధి చెందుతుందా? అకాడెమీకి ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేయకపోవడంతో అక్కడి కార్యకలాపాలు కొంత కాలం నుంచి నిస్తేజంగా ఉన్నాయి. సంస్కృత భాష అభివృద్ధి కోసమే పేరు మార్పు అనుకొంటే ప్రత్యేకంగా సంస్కృత అకాడెమీ ఏర్పాటు చేయవచ్చు. ఢిల్లీ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న సంస్కృత అకాడెమీలాంటిది ఇక్కడా ప్రారంభించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం అకాడెమీ పేరు మార్పు నిర్ణయాన్ని పునఃపరిశీలించాలి. తెలుగు అకాడెమీ అస్తిత్వాన్ని కాపాడేందుకు తెలుగు భాషాభిమానులు, భాషా శాస్త్రవేత్తలు ముందుకు రావాలి. పలు నిఘంటువులు, వృత్తి పదకోశాలు ఈ అకాడెమీ ద్వారా వచ్చాయి. అకాడెమీ ద్వారా ఎంచుకొంటారు. తెలుగు భాషకు సంబంధించి

## వీర సైనికుడు శ్రీ జశ్వంత్ రెడ్డికి అశ్రు నివాళులు



న్యూస్ ( జనస్వరం ) : కాశ్మీర్ లో పాకిస్థాన్ ఉగ్రవాదులతో జరిగిన కాల్పుల్లో వీర మరణం పొందిన శ్రీ మరుపోలు జశ్వంత్ రెడ్డి. గుంటూరు జిల్లా బాపట్ల మండలం దరివాద కొత్తపాలెం గ్రామానికి చెందిన శ్రీ జశ్వంత్ రెడ్డి చిన్న వయసులోనే సైన్యంలో చేరి దేశ రక్షణ కోసం ఆయన చూపిన తెగువ.. యువతకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ఆ వీర సైనికుడి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను అని నాదెండ్ల మనోహర్ గారు తెలిపారు.

## జనసైనిక్ పంచ్

### మెంటే సౌజన్య ( జనసేన వీర మహిళ )

» వచ్చే సంవత్సరం నుంచి ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్లో 6500 పోలీసు ఉద్యోగాలు. నిరుద్యోగులు నిరాశ పడొద్దు (ఏపీ పోలీసు ఉన్నతాధికారి). ఈయన చెబితే ఆయన చెప్పినట్టే, ఆయన చెబితే నీటి మీద రాసినట్టే.....

» సన్నకారు, చిన్నకారు రైతులని తేడా లేకుండా ఇప్పుడు వ్యవసాయం యంత్రాధారితం అయిపోయింది. బెంగాల్ ఎలక్షన్ తర్వాత ఇప్పటికే పెట్రోల్, డీజిల్ రేట్లు 34 సార్లు పెంచారు, డబ్బులు ప్రజా సంక్షేమం కోసం దాచి పెడుతున్నాం అంటున్నారు. మరి రైతు ఏ విధంగా ఈ ఆర్థిక భారం తట్టుకోగలడు???

# జాబ్ క్యాలెండర్ పేరిట జాబ్ లెస్ క్యాలెండర్ ప్రకటించారు

### – శ్రీ నాదెండ్ల మనోహర్ గారు...



న్యూస్ ( జనస్వరం ) : వైసీపీ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరిట జాబ్ లెస్ క్యాలెండర్ ప్రకటించిందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. ఉద్యోగాలు వస్తాయని ఆశపడిన యువతను ప్రభుత్వం మోసం చేసిందన్నారు. యువతను దగా చేస్తూ తూతూ మంత్రంగా జాబ్ క్యాలెండర్ ఇచ్చి చేతులు దులుపుకున్న తీరుపై ప్రభుత్వాన్ని జనసేన పార్టీ ప్రశ్నించి తీరుతుందన్నారు. మంగళ, బుధ వారాల్లో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పర్యటన ఉంటుందని, గడచిన ఏడాది కాలంలో ప్రభుత్వ వైఫల్యాలు – భవిష్యత్ కార్యాచరణపై చర్చించి పార్టీ శ్రేణులకు ఓ రోడ్ మ్యాప్ ఇస్తారని తెలిపారు. సోమవారం సాయంత్రం మంగళగిరి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "కరోనా పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది కుటుంబాలకు దూరమయ్యారు. రాష్ట్రంలో ఎన్నో కుటుంబాలు సొంత వారిని కోల్పోయాయి. జనసేన పార్టీ సైతం ఎంతో మంది జనసైనికులను, నాయకులను, సమాజం కోసం సేవ చేసే గొప్ప వ్యక్తులను దూరం చేసుకుంది. విపత్కర పరిస్థితుల్లో.. పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పార్టీ శ్రేణుల శ్రేయస్సు దృష్ట్యా తీసుకున్న నిర్ణయం మేరకు పార్టీ కార్యకలాపాలకు కాస్త దూరంగా ఉండాలని నిర్ణయించాం. కోవిడ్ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో కార్యక్రమాలు చేపడితే ఇబ్బందులు తలెత్తుతాయన్న కారణంగా ఆ నిర్ణయం తీసుకోవడం జరిగింది. జనసేన పార్టీ తరఫున మా వంతుగా అన్ని నియోజకవర్గాల్లో ఆక్సిజన్ సరఫరా వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. జనసైనికులు కోవిడ్ వచ్చిన వారికి కూడా దగ్గరగా ఉండి సేవలు చేయడాన్ని పట్ల గర్విస్తున్నాం అని అన్నారు.

### ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎన్నో అర్జీలు వచ్చాయి :

గత మూడు నెలల్లో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా అనేక అర్జీలు వచ్చాయి. ముఖ్యంగా యువత నుంచి ఎన్నో అర్జీలు, ఈ-మెయిల్స్ వచ్చాయి. ఎన్నికలకు ముందు శ్రీ జగన్ రెడ్డి అనేక హామీలు ఇచ్చారు. వాటిని అమలు చేయకుండా మాట మార్చి మోసం చేశారు. యువతను శ్రీ జగన్ రెడ్డి ప్రభుత్వం దగా చేసింది. జాబ్ క్యాలెండర్ పేరుతో మోసం చేసింది. యువత కుటుంబాలను వదిలి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లే పరిస్థితి తెచ్చారు. గ్రూప్ 2 ఉద్యోగాలను ఎందుకు తగ్గించి మోసం చేశారు. ఏ కారణంతో వెనకడుగు వేశారు? ప్రజల తరపున ఎందుకు నిలబడలేకపోయారో చెప్పాలి. శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కలిసేందుకు యువత కూడా ఎదురు చూస్తున్నారు. నిరుద్యోగ యువతతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు సమావేశం అవుతారు.

### ఇసుక దోపిడీలో భాగస్వామ్యం :

ప్రభుత్వ ఉద్యోగులను కూడా ఈ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది. వారికి ఇచ్చిన హామీలను కూడా అమలు చేయడం లేదు. సీపీఎస్ రద్దుపై ప్రభుత్వం స్పందించడం లేదు. భవన నిర్మాణ కార్మికుల తరపున కూడా రిప్రెజెంటేషన్ వచ్చింది. వైఎస్ఆర్ బీమా అంటూ రాష్ట్రం మొత్తం పెద్ద పెద్ద పోస్టర్లు వేసి వారిని మోసం చేశారు. భవన నిర్మాణ కార్మికులు సమస్యలు గురించి జనసేన మొదటి నుంచి పోరాడుతుంది. విశాఖలో ఆ రోజు శ్రీ పవన్ కళ్యాణ్ గారు కవాతు నిర్వహించారు. వారికి కూడు దొరకని పరిస్థితుల్లో డొక్కా సీతమ్మ గారి పేరిట ఐదు రోజుల పాటు భోజనం కూడా అందించారు. ఇప్పుడు కూడా పరిస్థితులు ఏం మారలేదు. లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు పస్తులు ఉంటున్నారు. ఇసుక కొరత స్పష్టంగా కనబడుతోంది. తమకి భాగస్వామ్యం ఉన్న కంపెనీకి ఇసుక తవ్వకాలు అప్పగించారు. ఇప్పటి వరకు పరిస్థితి మెరుగుపడలేదు. వేల సంఖ్యలో ప్రజలు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారు. లక్షల సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారు. 3.60లక్షల మంది కార్మికులు కు బీమా సౌకర్యం కల్పించకుండా మోసం చేశారు. సెస్ రూపంలో ఏటా వారి సంక్షేమం కోసం రూ. 500 కోట్లు వసూలు చేస్తూ ఎందుకు న్యాయం చేయలేకపోతున్నారు. వారి నిధులను సొంతానికి వాడారా, లేక అధికారులు పట్టించుకోవడం లేదా? కోవిడ్ కాలంలో వైద్యసేవలు అందుబాటులో లేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. అందరికీ జనసేన పార్టీ భవిష్యత్తులో అండగా ఉంటుంది.

### మీ పోరాటంలో నిజాయితీ ఉందా?

రాష్ట్ర విభజన వల్ల జల వివాదాలు వస్తాయని ఆనాడే పెద్దలు చెప్పారు. ఇద్దరు సిఎంల మధ్య స్నేహ భావంతో ఉన్నామని చెప్పారు. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి నిజాయితీగా పోరాడుతున్నారా లేక రాజకీయపరంగా పోరాడుతున్నారా? ఇప్పుడు జల వివాదాన్ని ఎందుకు కూర్చుని చర్చించడం లేదు. వివాదం వాస్తవం అయితే సిఎం వెంటనే స్పందించాలి. ఎక్కడా రైతులు మాత్రం నీటి కోసం ఇబ్బంది పడరాదు. ఈ వ్యవహారంపై పీఏసీ సమావేశంలో చర్చించిన తర్వాత మా స్టాండ్ వెల్లడిస్తాం. అమరావతి ఏకైక రాజధాని అనేది జనసేన మొదటి నుంచీ చెబుతుంది. రాజధాని రైతుల కోసం జనసేన పార్టీ మాత్రమే మొదటి నుంచి ఒకటే మాట మీద నిలబడింది. రాష్ట్రం కోసం భూములు త్యాగం చేసిన రైతులకు న్యాయం చేయాలి. అమరావతి ప్రాంతంలో రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను గౌరవించండి. రాజకీయ స్వార్థం కోసం భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం చేయడం సరి కాదు.

పట్టణాలు, నగరాల్లో శానిటేషన్ ప్రభుత్వ బాధ్యత. ఆస్తి పన్ను, చెత్త పన్ను పెంపు సరైన నిర్ణయం కాదు. చెత్త పన్ను కూడా ప్రాపర్టీ ట్యాక్స్ లో భాగంగానే ఉంటుంది. విద్య, వైద్య, పారిశుధ్యం ప్రభుత్వ విధి. ఈ ప్రభుత్వం వంద ఇచ్చి వెయ్యి గుంజుకుంటోంది.

పోలవరం నిర్వాసితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. గతంలోనే మేము దేవిపట్నం ముంపు మండలాల్లో పర్యటించి వారి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ప్రభుత్వ చర్యలను ఖండించి వారికి అండగా నిలబడ్డాం.

( మిగతా వెబ్సైట్ నందు చదవగలరు )

## పోలవరం నిర్వాసితులకు అండగా జనసేన పార్టీ

- శ్రీ పాతంశెట్టి సూర్య చంద్ర



వినతి పత్రం అందిస్తున్న జనసేన నాయకులు

తూర్పు గోదావరి ( జనస్వరం ) : గోకవరం మండలం, కృష్ణునిపాలెం పంచాయతీ పరిధిలో, పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల పునరావాస కాలనీ నిర్మాణంలో జరుగుతున్న నాణ్యతా లోపమైన పనుల గురించి ఆ ప్రాంతంలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ శ్రీ పాతంశెట్టి సూర్యచంద్ర గారు మరియు తదితర జనసేన నాయకులు సందర్శించారు. ఆయన మాట్లాడుతూ డ్రైనేజ్ సమస్యలు, సెప్టిక్ ట్యాంక్ సమస్యలు, కట్టించిన బిల్డింగుల వాటర్ లీకేజి, వీధి దీపాలు లేకపోవడం దారుణమని అన్నారు. రెండు వాటర్ ట్యాంకులు కట్టించిన ఇంకా పూర్తిగా త్రాగునీరు ఏర్పాటు చేయకపోవడం, వారికి ఇస్తామన్న R&R ప్యాకేజీ ఇప్పటికీ పూర్తిగా ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితులకు కట్టించిన ఒక్క ఇల్లు కూడా నాణ్యతగా లేదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకులకి R&R యాక్ట్ ప్రకారం ప్యాకేజీ కల్పించాలని అధికారులను కోరారు. R&R కాలనీలో పూర్తిగా ప్రజలకు ఏర్పాటు చేయవలసిన వసతులు అన్ని నాణ్యత లోపాలు లేకుండా పూర్తి చేసి ప్రజలకు అందించాలని బాధితులతో పాటుగా స్పెషల్ కలెక్టర్ గారిని కలిసి అన్ని విషయాలపై చర్చించి తదుపరి వినతి పత్రం అందించారు. ఈ విషయంపై పోలవరం ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ ఆనంద్ గారు చాలా సానుకూలంగా స్పందించి R&R కాలనీ ప్రజలు అందరికీ తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



నిరసన వ్యక్తం చేసిన జనసేన నాయకులు

కర్నూలు ( జనస్వరం ) : ఎమ్మిగనూర్ నియోజకవర్గ ఇంఛార్జ్ రేఖ గౌడ్, ఆదేశాల మేరకు స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నందు నిరుద్యోగుల సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్, మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా నిరుద్యోగులకు ఎలాంటి మేలు జరగడం లేదని ఎన్నికల సమయంలో పోస్టులు భర్తీ చేస్తామని హామీ చూపించి నిరుద్యోగులు కేవలం ఓటర్లుగానే ఈ ప్రభుత్వం చూస్తోందని, ఈవైఖరి మార్చుకోవాలని పెండింగ్లో ఉన్న రెండు లక్షల ముప్పై నాలుగు పైచిలుకు ప్రభుత్వ పోస్టులు భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేనితరుణంలో నిరుద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించే విధంగా ఒక కొత్త జీవో ని విడుదల చేసి ఆర్థికంగా నిరుద్యోగుల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## నిరుపేద అంధ మహిళా కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



నిత్యావసర సరుకులు అందిస్తున్న జనసేన నాయకులు

చిత్తూరు ( జనస్వరం ) : గంగాధర నెల్లూరు నియోజకవర్గం, వెదురు కుప్పం మండలం, మొండి వెంగన పల్లి పంచాయతీ, నెమళ్ళ గుంట గ్రామానికి చెందిన రాధిక అనే అంధ మహిళా కుటుంబానికి నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం వర్తింప చేయలేదని జనసేన పార్టీ నియోజకవర్గం ఇంఛార్జ్ యుగంధర్ పొన్న ఆగ్రహం వ్యక్తం చేసారు. పుట్టుకతోనే అంధురాలు ఆదర్శ వివాహం చేసుకున్న కుమార స్వామి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఇంత దయనీయమైన పరిస్థితిని పట్టించుకోక పోవడం చాలా ఆశ్చర్యంగా ఉందని తెలిపారు. పెళ్లి కాకముందు 6 నెలలు దివ్యాంగుల పెన్షన్ తీసుకున్నారు. ఆ తరువాత 13 సంవత్సరాలు పెన్షన్ లేక ఈ నిరుపేద కుటుంబం దీనాతి దీనమైన అవస్థను అనుభవిస్తుంటే ఏ ప్రభుత్వమూ ఆదుకోక పోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసారు.

## వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన రైల్వే కోడూరు జనసేన పార్టీ నాయకులు గంధంశెట్టి దినకర్ బాబు



కడప ( జనస్వరం ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసీపీ ప్రభుత్వం తప్పుల మీద తప్పులు చేస్తూనే ఉందని రైల్వే కోడూరు జనసేన పార్టీ జనసైనికులు గంధంశెట్టి దినకర్ బాబు గారు విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి నిర్లక్ష్యానికి గురైన వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ఎన్నికలు నిర్వహించే ఆలోచన ప్రభుత్వం దృష్టిలో ఉందా? లేదా అన్నారు. అంతే కాకుండా ప్రస్తుతం రాష్ట్రానికి 2020 – 21 సంవత్సరానికి లక్ష కోట్ల పైన లోటు బడ్జెట్ దాటినా అభివృద్ధి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్య ధోరణిలో ఉంచేశారన్నారు. ప్రభుత్వ రాబడి నవరత్నాలకు, వడ్డీ చెల్లింపులకు, జీతభత్యాలకు సరిపోని పరిస్థితులలో కత్తి మహేష్ కి ప్రభుత్వము 17 లక్షలు రూపాయలు ఎలా బదిలీ చేస్తారు అన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇల్లు కట్టుకునే సమయానికి పెరిగిన ధరలుతో కట్టుకోలేని వారిని, తిరిగి ఇళ్ల స్థలాలు ప్రభుత్వానికి వెనక్కి ఇవ్వాల్సిందిగా కొద్దిమంది అధికారులు ఒత్తిడి చేయడం సమంజసం కాదన్నారు. తెలంగాణ ప్రభుత్వ పోలీసుల సహకారంతో పులిచింతల వద్ద విద్యుత్ ఉత్పత్తి చేస్తుంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మౌనం వహించడం తెలంగాణలో గల రాజకీయ నాయకుల ఆస్తుల కాపాడుకోవడం కోసమేనా అని నిలదీశారు. కృష్ణా డెల్టా స్థిరీకరణ కోసం ఏర్పాటు చేసిన పులిచింతల ప్రాజెక్టును ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజలు ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, ఇకనైనా ప్రభుత్వం తన కార్యాచరణ ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమములో జనసేన నాయకులు, జనసైనికులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ విభాగాలకు కమిటీలను ప్రకటించిన జనసేనాని

న్యూస్ ( జనస్వరం ) : రాష్ట్రంలో చాలా మంది జనసైనికుల్లో, జనసేన నాయకుల్లో కమిటీలు ఏర్పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేనాని మంగళగిరి పర్యటన సందర్భంగా వివిధ విభాగాలకు కమిటీలు ప్రకటించారు. ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, లీగల్ సెల్, డాక్టర్ సెల్, ఐటీ సెల్, మత్స్యకార వికాసవిభాగం, చేనేత వికాస విభాగం, పార్టీ ప్రోగ్రామ్స్ కో - ఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులను నియమించారు. కమిటీలో చోటు సంపాదించిన ప్రతి ఒక్కరికీ నియామక పత్రాలను శ్రీ పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అందించారు. ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం కోసం కష్టపడాలని, అధికార లక్ష్యంగా పని చేయాలని సూచించారు.

జన స్వరం
అక్షరమే ఆయుధం ✍
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl